Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 148 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 05 డిసెంబర్ 2025






## సైబర్ నేరగాళ్ల షాక్

పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్



## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

మరింతగా రూపాయి పతనం

రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక



# ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

- రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం
- పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- సిఐఐ సదస్సుకు ముందు తరవాత 50శాతం ప్రక్రియ మొదలు
- చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం
- వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్

అమరావతి: ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళు_తున్నామని తెలిపారు.

మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు.



## నాణానికి రెండో వైపు చూడాలి

- చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి
- వ్యవసాయాన్ని దండగలా మార్చారు
- మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి
- మా హయాంలో రైతులకు ఉచితీ బీమా అమలు
- అగమ్య గోచరంగా కౌలు రైతుల పరిస్థితి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై అప్పడో మాట..ఇప్పడో మాట
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్



# గుర్తింపు కోసం నేను పనిచేయను..

- ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.
- నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత
- ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు
- చిత్తూరు పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గోంతు లేని వారికి మనం గోంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి.**

చిత్తూరు:గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు.

## హెల్త్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ

# భూ కుంభకోసం

- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్‌ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

**ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు.**






## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

- హిడ్మాతో పాటు శంకర్‌లకు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన



## రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది

- అడపాదడపా వచ్చి విమర్శలు చేయడం కాదు
- అసెంబ్లీకి రాని వ్యక్తికి ప్రభుత్వ పనులు ఎలా కనిపిస్తాయి
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

## జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?



- ఎపిలో ఎన్నిరోజులు ఉంటున్నారో చెప్పగలరా
- హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు

2లో..

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మిడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం.



వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల
ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

హైదరాబాద్: హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్‌ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని



విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం
కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

# రైతులను నట్టేట ముంచిన ఘనత జగన్‌ది

అమరావతి: అబద్దాలకు అంబాసిడర్‌గా వైఎస్ జగన్ వ్యవహరిస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపణలు గుప్పించారు.. రైతులను ఎవరు ఆదుకున్నారో
చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే కదా సమస్యలు తెలిసేదని అన్నారు. గెస్ట్‌లాగా వచ్చి విమర్శలు చేయడం కాదని జగన్‌కు చురకలు అంటించారు. వైఎస్ జగన్ చేస్తున్న నీచ ఆరోపణల గురించి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగాహన ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేవలం 18 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అబద్దాలను బట్టబయలు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని జగన్ మాట్లాడే అర్హతే లేదని మంత్రి తేల్చిచెప్పారు. గత ప్రభుత్వంలో 1,674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా వదిలిపెట్టగా, కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించిందని పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యల కుటుంబాలకు గత ప్రభుత్వం ఇవ్వని పరిహారాలను కూడా కూటమి ప్రభుత్వం తక్షణమే అందజేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మద్దతు ధరల కోసం రైతుల సంక్షేమార్థం 16 నెలల్లోనే 800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన వివరించారు. వాస్తవాలపై బహిరంగ చర్చకు వైఎస్ జగన్ సిద్ధమైతే తాను ఎప్పుడైనా సిద్ధమేనని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.. కానీ జగన్ ఇలాంటి చర్చలకు రాడని, కేవలం రాయి వెళ్లడం అలవాటు చేసుకున్నాడని మండిపడ్డారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

విశాఖపట్టణం:మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.


# జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

విజయనగరం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# నాణానికి రెండో వైపు చూడాలి

అమరావతి:నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు. పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్‌ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సిడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు ఎన్నికల ముందు ఏమన్నారు?.. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారంటూ వైఎస్ జగన్ నిలదీశారు. విశాఖలో ఉక్కుకు గనులు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని.. మా హయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపేశాం అని వైఎస్ జగన్ వివరించారు. ఉక్కు కార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తాడట..! అంటూ చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎస్ఏఐఎల్‌కు సొంత గనులున్నాయి. ఆర్ఐఎన్ఎల్‌కు సొంత గనులు లేవు. ఎస్ఏఐఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు తేడా ఇదే. విశాఖ స్టీల్‌కు సొంత గనులు లేకే నష్టాలు. మిట్టల్‌కు సొంత గనులు ఇవ్వాలని బాబు అంటాడు. కానీ విశాఖ స్టీల్‌కు మాత్రం సొంత గనులు అడగరు. ప్రైవేట్‌కు గనులు అడుగుతారు కానీ.. ప్రభుత్వ ప్లాంట్‌ను పట్టించుకోరని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఇచ్చేశామంటూ నిసిగ్గుగా చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసింది గాడిదలను కాయడానికా? అంటూ మండిపడ్డారు. రైతులకు కూటమి ఇచ్చిన ప్రతిమాట అబద్ధమన్న వైఎస్ జగన్.. ఉచిత బస్సు ప్రయాణం కొంతమందికే, కొన్ని బస్సులు పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్-6,7 సూపర్‌హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. చంద్రబాబు నుంచి గోబెల్స్ పాఠాలు నేర్చుకోవాలి. గోబెల్స్‌కు చంద్రబాబే టీచర్' అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామన్నారు. ఏమైంది?. రెండేళ్లలో ఒక్కొక్కరికి రూ. 72 వేలు ఇవ్వాలి ఏమైంది?. ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ. 1500 ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.18 వేలు ఇవ్వాలి.. ఇచ్చారా?. బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అన్నారు.. ఇచ్చారా?. చంద్రబాబు ఈ-క్రాప్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీసీఎస-
వోతో మేం ఒకటినే జీతాలు ఇచ్చేలా చేశామని.. చంద్రబాబు
హయాంలో ఏపీసీవోఎస్‌ను నీరుగార్చారంటూ దుయ్యబట్టారు. ఏపీసీవోఎస్‌లో రెండు, మూడు నెలలకు కూడా జీతాలు లేవు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.

# సైబర్ నేరగాళ్ల షాక్



హైదరాబాద్:తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం



ముంబై: భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది. తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 90.43కి చేరింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ట స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. క్రితం సెషన్‌లో రూపాయి విలువ 90.15 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్షీణత మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండ టంతో, డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటమూ రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. మరోవైపు, నేటి ట్రేడింగ్‌లో స్టాక్‌మార్కెట్ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సూచీలు స్తబ్దుగా కదలాడుతున్నాయి. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ స్వల్పంగా 33 పాయింట్ల లాభంతో 85,140 వద్ద, నిఫ్టీ 6 పాయింట్ల లాభంతో 25,992 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది. కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర
అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి.

ఉత్తేజిత దినపత్రిక



# జగన్ మారథాన్ ప్రెస్ మీట్...!?



మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈరోజు తాడేపల్లిలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశం (ఎంపిక చేసిన కొందరు జర్నలిస్టులు మాత్రమే) రికార్డు సృష్టించింది. ఆయన నిర్వహించిన ఈ సమావేశం దాదాపు రెండున్నర గంటలపాటు సాగింది. పలు అంశాలపై ఆయన తమ పార్టీ విధానాలను, తాము చేసిన మంచి పనులను, ఇప్పుడు ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాలను సుధీర్ఘంగా నిర్వహించారు. చాలా రోజుల తరువాత నిర్వహించిన ఈ సమావేశం మీడియా వర్గాలతో పాటు, ఇతర వర్గాలను ఆకర్షించింది. సచివాలయంలోని మీడియా సెల్‌లో మీడియా వర్గాలు ఈ పత్రికా సమావేశాన్ని ఆసక్తిగా తిలకించారు. దాదాపు రెండున్నర గంటల పాటు సచివాలయంలోని మీడియా సెల్‌లో పత్యక్ష ప్రసారం సాగింది. ఇలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పత్రికా సమావేశాన్ని కూడా మీడియా సెల్‌లో చూపించరేమో..? ఎందుకో ప్రతిపక్ష నేత సమావేశానికి మీడియా అంత ప్రాధాన్యత ఇచ్చిందో తెలియదు. కొందరు మీడియా వ్యక్తులు దీనిపై ఆసక్తిని చూపించగా, మరి కొందరు మాత్రం విముఖత వ్యక్తం చేశారు. అయితే..కొందరు జర్నలిస్టులు మాత్రం ఆయన ఏమి చెబుతారో..అనేదాని ఆసక్తిని ప్రదర్శించారు. అయితే..పగవాడిని పంచాగం అడిగితే..పగలే పోతావు అని చెప్పినట్లు..జగన్ పత్రికా సమావేశంలో పరనింద, ఆత్మస్థుతి తప్ప ఇంకేమీ లేదు. తిరుమలలో జరుగుతోన్న లడ్డూ కల్తీ వ్యవహారాన్ని ఆయన చిన్నదొంగతనంగా చిత్రీకరించారు. టీటీడీ మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి వద్ద పనిచేసిన వ్యక్తి నెల్లూరు టిడిపి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మనిషి అని..వారే కల్తీ చేస్తారు..వారే నిందలు వేస్తారంటూ..తిరుమల కల్తీ వ్యవహారాన్ని టిడిపిపైకే నెట్టేశారు. అదే విధంగా ఉద్యోగులపై అవాజ్యప్రేమ కురిపించారు. అధికారంలో ఉన్నప్పుడు వారికి కరివేపాకులా తీసేసిన ఆయన ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తోందని, తమ హయాంలో 1వ తేదీనే జీతాలు ఇస్తే..ఇప్పుడు రెండు నెలలకు కూడా జీతాలు ఇవ్వడం లేదని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రూ.30వేల కోట్లు ఉన్నాయని..వాటిని చెల్లించడం లేదని గుండెలు బాదుకున్నారు. ఈ రూ.30వేల కోట్లలో రూ.25వేల కోట్లు..జగన్ హయాంలోనివే..అయితే..ఆ విషయం చెప్పకుండా...ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని పెడబొబ్బలు పెట్టారు.ఇక కల్తీ మద్యం విషయంలో జోగి రమేష్‌ని ఇరికించారట. అదే విధంగా..ప్రవేట్ మెడికల్ కళాశాలల విషయంలో, విద్యార్థులకు రావాల్సిన బకాయిల విషయంలోనూ..పదే పదే అర్థసత్యాలను వల్లించారు. మాచర్లకు చెందిన పిన్నెల్లి సోదరులు అమాయకులట. నోట్లో వేలేస్తే కొరకలేని వారట. వారిపై అక్రమ కేసులు పెట్టారట. రాష్ట్రంలో రెడ్‌బుక్ వెర్రితలలు వేస్తోందట..సూపర్‌సిక్స్ అమలు చేయలేదు..వాగ్ధానాలను నిలబెట్టుకోకుండా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారంటూ..విమర్శలు గుప్పించారు. మొత్తం మీద..జగన్మోహన్‌రెడ్డి ప్రెస్ మీట్ మారథాన్ రేస్‌లా గంటలు గంటలు సాగడం విశేషం. వాస్తవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సుదీర్ఘ ప్రెస్ మీట్‌లు నిర్వహిస్తుంటారు. అయితే..ఇప్పుడు ఆయనకు పోటీగా జగన్ కూడా సుధీర్ఘంగా ప్రసంగిస్తున్నారు. అయితే..గతంలో వలే..ఈ ప్రెస్ మీట్‌లో జగన్ పెద్దగా తడబడలేదు. ముందుగా బాగానే ప్రిపేర్ అయినట్లున్నారు. ఈసారి ఆయన ప్రెస్‌మీట్‌లో దళిత నేతలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన పక్కన తొలిసారి ఓ దళితనేతను కూర్చోబెట్టుకున్నారు. ముందుగా మాజీ మంత్రి పేర్నినాని ఆయన పక్కన కూర్చుంటే..ఆయనను పక్కకు పంపించి ఓ దళిత నేతను తన పక్కన కూర్చోబెట్టుకుని ప్రాధాన్యత ఇవ్వడం ఈ ప్రెస్‌మీట్‌లోని ఆసక్తికరమైన అంశం. జగన్ చెప్పేవాటిలో సగం నిజాలు..సగం అసత్యాలు ఉన్నా..ఎందుకో ఆయన ప్రెస్ మీట్‌పై రాజకీయ, మీడియా, అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కాగా జగన్ సుధీర్ఘ ప్రెస్ మీట్‌పై ఓ జర్నలిస్టు మాట్లాడుతూ..ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు..తరువాత ప్రతిపక్ష నేతలుగా మారినప్పుడు ఇలాంటి మారథాన్ ప్రెస్‌మీట్‌లు పెడుతుంటారని, గతంలో చంద్రబాబునాయుడు కూడా ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలానే సుధీర్ఘ ప్రెస్ మీట్‌లు నిర్వహించారని, ఇప్పుడు ఇది జగన్ వంతు అయిందని వ్యాఖ్యానించారు. మరోవైపు జగన్ ప్రెస్‌మీట్‌పై కొందరు వైకాపా నాయకులు వ్యాఖ్యానిస్తూ..ఇలాంటి ప్రెస్‌మీట్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ పెడితే..ఈ 11 సీట్లు వచ్చేవి కాదని అంతరంగిక సంభాషణల్లో వ్యాఖ్యానించారు. తాజా కలంః మూడు రాజధానులపై మీ పార్టీ విధానం ఏమిటని ఓ జర్నలిస్టు జగన్‌ను ప్రశ్నించగానే.. ఇప్పటికే చాలా సమయం అయింది...ఇప్పుడు దాని గురించి వద్దులే..అంటూ లేచి వెళ్లిపోయారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఈఓ

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



వచ్చే ఏడాది మార్చి నెలలోజరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలోఉంచుకొని బేతంచేర్లలో ఏర్పాటు చేయనున్న పరీక్ష కేంద్రాలను డిప్యూటీ డిఈవో వెంకటరామిరెడ్డి,పరీక్షలు విభాగ అధికారి రఘురాం రెడ్డి,గురువారం పరిశీలించారు ఆయా కేంద్రాలలోని వసతులను తనిఖీ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ ను వివరించారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ లు సోమశేఖర్,అబ్రహం ఉపాధ్యాయులు ఉన్నారు.అలాగే నేడు జరిగే అన్ని ప్రభుత్వ పాఠశాలలను మెగా పేరెంట్స్ డే మీటింగ్ ను తల్లిదండ్రుల అందర్నీ ఆహ్వానించి ఘనంగా నిర్వహించాలని పిల్లల ప్రోగ్రెస్ గురించి తల్లిదండ్రులకు వివరించాలని ఎంఈఓలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బ్లౌజులు షూస్ లు పంపిణీ చేసిన- రోటరీ క్లబ్

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు రోటరీ క్లబ్ గురువారం బ్లౌజులు షూస్ లు సేఫ్టీ జాకెట్లు అందజేశారు.పట్టణంలోని రోటరీ క్లబ్ లోజరిగిన కార్యక్రమంలోజిల్లారోటరీ క్లబ్ గవర్నర్ రవీంద్ర,మాట్లాడుతూపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోపారిశుద్ధ కార్మికులు చేసే సేవలను వెలకట్టలేనివి అని కొనియాడారు.రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అశ్వత్ నారాయణ,రాజేష్,ల ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండ గోపాల్, శాంట్రి ఇన్స్పెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు సహాయ సహకారం అందిస్తాం

### చర్చి నిర్మాణానికి 10 వేల ఆర్థిక సహాయం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల డిసెంబర్ 4 గురువారం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ దళిత క్రైస్తవులకు తన శక్తి మేరకు సహాయ సహకారం అందిస్తానని జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ అన్నారు. బగురువారం గోనెగండ్ల మండలం చిన్ననెలటూరు గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ సంఘ పెద్దలు హరీష్ పరుశురాం మోసె నర్సింలు ప్రభుదాసు వెంకటేష్ మాణిక్యం కు అందజేశారు. సహకారం అందించిన అయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆదాము సురేష్ యోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చాణిక్యుడు మద్దూరు సుబ్బారెడ్డి..!

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పునాది

### 113 వ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

### మద్దూర్ సుబ్బారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**



డిసెంబర్ 4...2025......–: రాష్ట్ర రాజకీయాల్లో మాట తప్పని ,మడమ తిప్పని నేత విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఏకైక రాజకీయ నాయకుడు దివంగత మాజీ నంద్యాల పార్లమెంట్ సభ్యుడు మద్దూరు సుబ్బారెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి అంటూ నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొనియాడారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూర్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దివంగత మద్దూరు సుబ్బారెడ్డి 113 వ జయంతి మరియు పాఠాశాల 64వ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో పాటు మద్దూర్ వంశస్తులైన సహకార సొసైటీ చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివంగత మద్దూరు సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గ్రామీణ ,ప్రాంతాలలోని విద్యార్థినీ ,విద్యార్థులు విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 324 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థాపించి వాటికి పునాది వేసి శంకుస్థాపన చేశారని ఆ మహానుభావుని ద్వారా నేడు మన విద్యను అభ్యసిస్తున్నామని విద్యార్థులకు గుర్తు చేశాడు. అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల కోసం పాటుపడే ఏకైక వ్యక్తి మరియు ప్రజాభిమానాన్ని సంపాదించారని నిజాయితీ ,నిబద్ధత మద్దూరు సుబ్బారెడ్డిదే అన్నారు. శాసనమండలిలో ఏకగ్రీవ సభ్యుడుగా ఎన్నికైన వ్యక్తి మద్దూరు సుబ్బారెడ్డి అన్నారు.గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.గ్రామ సర్పంచ్ పదవి నుంచి మండల సమితి ప్రెసిడెంట్ ,జిల్లా పరిషత్ చైర్మన్ ,శాసనమండలి సభ్యుడు మరియు పార్లమెంట్ సభ్యుడుగా అంచెలంచలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాల్లో కాకలు తిరిన యోధుడిగా పేరు సంపాదించుకున్నారన్నారు .మద్దూరు సుబ్బారెడ్డి సహకారంతో ఎంతోమంది ఉద్యోగాలు పొంది ఉన్నతమైన హోదాలో ఉన్నారని పలువురు వ్యక్తులు కొనియాడారు .అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు . చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి , గ్రామ సర్పంచ్ మరియమ్మ , జనసేన నాయకులు మండ్లెం రామిరెడ్డి , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ మాజీ ఎంపిటిసి ఖాజా మొహిద్దీన్, మిడ్తూర్ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ , మాజీ సర్పంచ్ ఖలీల్ భేగ్, విద్యా కమిటీ చైర్మన్ పుల్లన్న ,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవకులు హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

**త్వరలో టీటీడీ స్థానికాలయాల్లో దశలవారీ శ్రీవారి సేవ ప్రారంభం**
**టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 04.**



శ్రీవారి సేవకులు హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలని టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. తిరుమలలోని సేవా సదన్ లో శ్రీవారి సేవా గ్రూప్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న ట్రైన్ ద ట్రైనర్స్ కార్యక్రమానికి గురువారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవకులతో స్వయంగా మాట్లాడి శిక్షణా కార్యక్రమంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రూప్ సూపర్వైజర్లకు ఇస్తున్న శిక్షణ చాలా గొప్ప కార్యక్రమమని సేవకులు ఈవోకు అభినందనలు తెలిపారు. పలువురు సేవకులు తమ సలహాలు, సూచనలు అందించారు.అనంతరం ఈవో సేవకులతో మాట్లాడుతూ 2000 సంవత్సరం నవంబర్ నెలలో 200 మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17 లక్షల మందికి చేరుకోవడం చాలా గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్వైజర్లకు ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తరగతి శిక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.త్వరలో టీటీడీ పరిధిలోని స్థానికాలయాలన్నింటిలో కూడా శ్రీవారి సేవను దశల వారీగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో తెలిపారు. శ్రీవారి సేవకులు తమ ప్రాంతాల్లోని ఆలయాల్లో కూడా శ్రీవారి సేవ చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీపీఆర్వో డాక్టర్ టి. రవి, పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ, %IIM% అహ్మదాబాద్ మరియు %ఇస్రా% ప్రణాళిక విభాగం నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకులను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ డిసెంబర్ 4 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ఘనపురం మరియు లక్ష్మాపురం గ్రామానికి చెందిననాగారత్నం కీ 1,10,119/- రూపాయలు మరియు షేక్ సద్దాం కి 88,817/-రూపాయల చెక్కులను అందజేసిన నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా బాధితులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, చంద్రేష్, గోవిందు, షమిన్, గ్రామ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

ఉత్తేజిత దినపత్రిక

# ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ ను అమలు చేయాలి – పుల్లన్న.

**నందవరం: (ఉత్తేజిత న్యూస్)**



సిఆర్ఎంటి లకు ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ ను అమలు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటి ల అర్హతలను దృష్టిలో ఉంచుకొని సిఆర్ఎంటి లకు రూ 44570/- వేతనము చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకులు పుల్లన్న , మండల నాయకులు ఉరుకుందు లు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నందవరం మండల విద్యాధికారి కార్యాలయము ముందు సిఆర్ఎంటి లు "ఆత్మగౌరవ దీక్ష "కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు (1,2 )గోవిందు, రఘునాథ్ , మరియు తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రమును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న అన్ని అర్హతలు సిఆర్ఎంటి లకు ఉన్నందున డీఎస్సీ నందు వారికి వెయిటేజ్ ఇవ్వాలని, అదేవిధంగా 2011 నుండి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నామని కావున తమకు ఎంటిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షలో 14 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ ఇటు మండల విద్యాధికారులకు,అటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమన్వయకర్తగా పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న 38 రకాల సేవలను అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సిఆర్ఎంటి లకు అదనపు పని భారాన్ని తగ్గించి, వివిధ జిల్లాలలో ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులను భర్తీ చేయాలన్నారు. 9 సంవత్సరాలుగా ఏ విధమైన వేతనం పెంపుదల లేకుండా 2016 సంవత్సరంలో పిఏబి ఆమోదించిన 23,500/- వేతనాలుగా చెల్లిస్తున్నందువలన పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందన్నారు. కావున తక్షణమే వేతనాలు పెంపుదల చేయాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 65 ప్రకారము 4034 సిఆర్ఎంటి లు స్కూల్ అసిస్టెంట్ అర్హతలతో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ బేసిక్ వేతనం 44570/- ల తో రాష్ట్ర పిఆర్సి నీ అనుసరించి ఎంటిఎస్ ను అమలు చేయాలన్నారు. అదేవిధంగా సిఆర్ఎంటి లకు ప్రభుత్వము నిర్దిష్ట జాబ్ చార్ట్ అమలు చేయాలన్నారు. విద్యాశాఖలో విలీనం చేయాలనీ, సిఆర్ఎంటిలు ఫీల్డ్ లెవల్లో పనిచేస్తున్నందున ట్రావెలింగ్ అలవెన్స్ లను పునరుద్ధరించాలన్నారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ అర్హతలతో పనిచేస్తున్న సిఆర్ఎంటి లకు డీఎస్సీలో వెయిటేజ్ కల్పించాలన్నారు. పదవీ విరమణ వయసు 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచుతూ, పదవీ విరమణ తర్వాత వారికి గ్రాట్యుటీ ఇతర రిటర్మెంట్ బెనిఫిట్స్ ను అందించాలన్నారు. ఇతర ఉద్యోగులకు వర్తించే ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. సిఆర్ఎంటిలు ఎవరైనా అనారోగ్యంతో గాని, ప్రమాదవశాత్తు కానీ మరణిస్తే ఎక్స్ గ్రేషియా 10 లక్షలు మరియు ఆ కుటుంబంలో అర్హులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వము పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద, డిసెంబర్ 22వ తేదీన విజయవాడ నందు పెద్ద ఎత్తున జరుగు ఆత్మ గౌరవ దీక్ష "ను ప్రతి సిఆర్ఎంటి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు పుల్లన్న, ఉరుకుందు, అనిల్ కుమార్, మహేశ్వరి లు పాల్గొన్నారు.

# సిఐటియు ఎమ్మిగనూరు మండల కమిటీ సమావేశం సిఐటియు ఆఫీసు నందు మండల సిఐటియు అధ్యక్షులు పి గోవిందు అధ్యక్షతన జరిగింది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




ఎమ్మిగనూరు డిసెంబర్ 4 గురువారం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారితో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల చట్టాలను అందులోనూ ముఖ్యంగా సమ్మె హక్కు కనీస వేతన హక్కు ఎనిమిది గంటల పని విధానం హక్కును కనీస వేతన హక్కును సామాజిక భద్రత హక్కును కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నదని తెలిపారు 2019 2020 బిజెపి ప్రభుత్వం కరోనా సమయంలో కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లు ఈ బిల్లును ఆమోదించిందని ప్రతిపక్షాల ఎంపీల సలహా లేకుండా నియంతృత్వ ధోరణితో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21 నుండి 2025 నుండి కార్మిక వ్యతిరేక చట్టాలను భారతదేశంలో అమలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు చేపట్టిన కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకై కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి ఉద్యమించాలని సిఐటియు నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు మండలం నాయకులు ఏ సురేష్ యు రమేష్ డి ఉస్మానువలి ఎస్ నాగలక్ష్మి కే మంజుల బి తిమ్మప్ప బి గోపాల్ కే భాష ఎస్ షబ్బీర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి.

**స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 04.**




స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 41 బోర్డు సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పి సుబ్బరాయుడు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ రామచంద్రా రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఆన్లైన్ ద్వారా పాల్గొనగా తుడా కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు ప్రదేశాలు, పెండింగ్ ప్రాజెక్ట్ ల గూర్చి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ వివరించారు. స్మార్ట్ సిటీ కి నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాజెక్ట్ లో నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే ప్రదేశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. స్మార్ట్ సిటీ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను త్వరగా పూర్తి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.లు మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్ న్యాయం జరగాలని రిలే నిరాహార దీక్ష రెండవ రోజున జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు మద్దతు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు డిసెంబర్ 4 గురువారం నియోజకవర్గంలో ఎమ్మిగనూరు టౌన్ నందు గత 70 సంవత్సరముల నుంచి ఎమ్మిగనూరు టౌన్ లోన YMC వాళ్లు లెదర్ సొసైటీని కలగట్ల రోడ్డు నందు దళితులకు ఏర్పాటు చేసి దాదాపు 200 మంది దళితులను షేర్ హెూల్డర్స్ గా తీసుకొని షేర్ హెూల్డర్స్ కు ఒక్క రూపాయి కూడా సాయం చేయకుండా, లిసొసైటీ చైర్మన్ రఘునాథ తారకేస్ లు మోసం చేయడంతో గత నెలలో స్థానిక ఎమ్మెల్యే గారికి ఎమ్మార్వో గారికి అర్జీ ఇచ్చినప్పటికీ షేర్ హెూల్డర్స్ కు న్యాయం చేయకుండా సొసైటీ యాజమాన్యం ఇతర నాయకులను డబ్బులతో మేనేజ్ చేస్తూ లెదర్ సొసైటీ బాధితులను తుంగలో తొక్కుతుంటే నేడు ఎమ్మిగనూరు టౌన్ సోమప్ప సర్కిల్ నందు షేర్ హెూల్డర్స్ రిలే నిరాహార దీక్షను రెండవ రోజు ప్రారంభించడంతో షేర్ హెూల్డర్స్ కు మద్దతుగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగలు పూలమాలవేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఎమ్మిగనూరులో లెదర్ సొసైటీని ఉన్నాగాని లేనట్లుగా అగ్రకులాలు సొసైటీ చైర్మన్ లుగా ఉంటూ షేర్ హెూల్డర్స్ ను బతికిన వారిని చనిపోయినట్లు చనిపోయిన వారిని బతికినట్లు చిత్రీకరించి కోట్ల రూపాయలు దన్నుకుంటున్నారు. ఈ లెదర్ సొసైటీ దళితులకు న్యాయం జరగడానికి రోజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ మండల కార్యవర్గం వచ్చి మద్దతు తెలుపుతామని మాట్లాడి, ఈ లెదర్ సొసైటీ బాధితులకు లెదర్ సొసైటీ ఓపెన్ చేయించి ఉపాధి అయిన చూపించాలి, ఆర్థిక పరిహారమనందించాలి లేదా ఒక్కొక్కరికి 10 సెంట్లు స్థలమైన ఇచ్చేంతవరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ పోరాటం ఎమ్మిగనూరు టౌన్ నుండి అమరావతి రాజధాని వరకు పోరాడుతామని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో లెదర్ సొసైటీ బాధితులు న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు సామేల్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ అధ్యక్షుడు పోతురాజు భాస్కర్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూలచింత గ్రామ నాయకులు మల్లికార్జున,చంటి,బుజ్జన్న మరియు షేర్ హెూల్డర్స్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సేక్రెడ్ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం సమావేశ భవనం నందు వెన్నెల దివ్యాంగుల మండల సమాఖ్య, మండల దాతల సహకారంతో నేడు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల సమాఖ్య సభ్యులు రామాంజనేయులు ,ప్రసన్న రాణి,లక్ష్మణ్ నాయక్,గోవిందరాజులు, గీతమ్మ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున తుగ్గలిలో గల సేక్రెడ్ కార్యాలయం నందు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా జన సమీకరణ అనంతరం తుగ్గలిలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీను నిర్వహిస్తామని,అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పబ్లిక్ మీటింగ్ ను నిర్వహిస్తామని వారు తెలియజేశారు.చివరగా కార్యక్రమంలో వందన సమర్పణ అనంతరం భోజన విరామం ఉంటుందని సమాఖ్య సభ్యులు తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# తిరుపతి జిల్లా నందు పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు మరియు పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం 61 మందితో MoU కుదుర్చుకోవడం జరిగింది : జిల్లా కలెక్టర్

**నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,డిసెంబరు 4 :**



ఇటీవల నవంబర్, 14 మరియు 15, 2025 జరిగిన సి ఐ ఐ పార్టనర్ షిప్ సమ్మిట్ నందు తిరుపతి జిల్లా నందు పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు మరియు పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో 61 మంది %వీశఖ% కుదుర్చుకోవడం జరిగిందని, ఈ ఒప్పందాల ద్వారా తిరుపతి జిల్లా నందు 43979 కోట్లు పెట్టుబడి మరియు 118194 ఉపాధి కల్పించబడుతుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సిఐఐ భాగస్వామ్యం సదస్సు పెట్టుబడిదారుల సమావేశం, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) పై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్.. కొత్తగా ఒప్పందం కుదుర్చుకున్న వివిధ కంపెనీలకు సంబంధించిన పెట్టుబడుదారులతో సమావేశమై వారితో చర్చించి వారికీ కావలసిన పూర్తి సదుపాయాలను త్వరిత గతిన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానంలో అక్టోబర్, 2025 నుండి 1821 పరిశ్రమలకు గాను 1755 అనుమతులు ఇచ్చామని మరో 56 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 13 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 77.45 లక్షల అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 2, విద్యుత్ సబ్సిడీ 9, వడ్డీ రాయితీ 1, స్టాంప్ డ్యూటీ 1, యూనిట్లకు ఆమోదించామని అని తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు.

# సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ ముందే 'గుడిసె' వేసి నిరసన.. బాధితురాలికి వారం రోజుల్లో న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు డిసెంబర్ 4 గురువారం : సామాజిక వెలివేతకు గురై, నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న ఓ దళిత మహిళకు న్యాయం చేయాలంటూ ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మ కుమారుడు వేరే కులానికి చెందిన మహిళను వివాహం చేసుకోవడంతో గ్రామంలో ఘర్షణలు తలెత్తాయి. దీంతో గ్రామస్తులు అన్ని గోవిందమ్మను స్తంభానికి కట్టివేసి వివస్త్రణ చేసి ఆ కుటుంబాన్ని వెలివేయగా, శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు ఆమెను గ్రామానికి వెళ్ళకుండా ఆదేశించారు. గ్రామానికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్న తనకు నివసించేందుకు ప్రత్యామ్నాయంగా స్థలం చూపించాలని గోవిందమ్మ అధికారుల చుట్టూ తిరగడంతో, స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు ఎమ్మిగనూరులో నివాస స్థలం మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అయితే, కలెక్టర్ ఆదేశించి రోజులు గడుస్తున్నా తహసీల్దార్ స్థలం కేటాయింపులో జాప్యం చేస్తుండటంతో గోవిందమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎక్కడ ఉండాలో అర్థం కావడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ సమత సైనిక్ దళ్ నాయకుడు రంగన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోనే గుడిసె వేసి నివసించేందుకు సిద్ధమవడంతో అక్కడ కాసేపు గందరగోళం నెలకొంది. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫణి ఆందోళనకారులతో మాట్లాడి, గోవిందమ్మకు వారం రోజుల్లోగా నివాస స్థలం కేటాయిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో బాధితులు తమ ఆందోళనను విరమించారు.కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్ గోవిందు వెంకటేష్ రంగస్వామి నవ్యంధ్ర %వీ<ూూ% చార్లెస్ బతుకమ్మ తదితరులు పాల్గొన్నారు

# చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలి

**పి.దుర్గా భవాని ఏపీ మహిళా సమాఖ్య**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




ఎమ్మిగనూరు డిసెంబర్ 4 గురువారం చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని ఏపీ మహిళా సమాఖ్య ( రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని తెలిపారు.

అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలో తేర్ బజార్ లో మంజునాథ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏపీ మహిళా సమైక్య జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఏపీ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని గారు మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ 33% కల్పించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందారని, కేవలం పేరుకు మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఊపు దంచుడు ప్రసంగాలు చేసి చేత దులుపుకుంటున్నారని ఆమె తెలిపారు.

నేడు దేశంలో రాష్ట్రంలో మహిళల పైన అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం మరీ ముఖ్యంగా రాష్ట్ర హెూం మంత్రి పూర్తిగా వైఫల్యం చెందారని ఆమె తెలిపారు. నేడు రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ కు చాలా మంది అలవాటు పడి చంపుకోవడం జరుగుతుందని డ్రగ్స్ ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వరకు ప్రతినెల 1500 రూపాయలు ఇస్తామని చెప్పి చేతులెత్తేయడం జరిగిందని, చాలామంది మహిళలకు పింఛన్లు కోత విధించడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైనటువంటి దరఖాస్తు చేసుకున్న ప్రతి మహిళకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు కూటమి ప్రభుత్వం ఇచ్చే తీరాల్సిందే అని ఆమె తెలిపింది.

మహిళా సంఘాన్ని మరింత పటిష్టం చేసుకుని భవిష్యత్తులో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన పోరాటం చేయాలని ఆమె. పిలుపునిచ్చారు.

ఈ సమావేశం లో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, సహాయ కార్యదర్శి ఈరమ్మ, సులోచన, భారతి, జిల్లా నల్ల మూలల నుండి వచ్చిన మహిళా సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?



పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందుకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు,

మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితో నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి.

విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

## వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్

## రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక



న్యూఢిల్లీ:వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ: మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## 13 మంది కుటుం సభ్యులను కాల్చివేత

### హంతకుడికి బహిరంగ మరణం

### బాలుడితో కాల్చి చంపించిన అఫ్టాన్ పోలీసులు

కాబూల్: తాలిబాన్ పాలిత అఫ్ఘానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు.ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం

భిద్దు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్ధరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

## మరింతగా క్షీణించిన రూపాయి

ముంబై: యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

-------------

# రైతు సమస్యలపై దృష్టి సారించండి

### అనేక రకాల ఇబ్బందుల్లో రైతులు

### పంటలకు భీమా సౌకర్యం కల్పించాలి

### కూటమి ప్రభుత్వానికి సిపిఎం నేత మధు డిమాండ్



తిరుపతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు న్యాయం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పి మధు డిమాండ్ చేశారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా అప్పులు పాలవుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి వారి సమస్యలు గుర్తించి పరిష్కరించేలా చూడాలని సమావేశాలు, సభలు నిర్వహించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. వరి పంట కనీసం మద్దతు ధర కూడా లేకపోవడంతో రైతులు ఉభయగోదావరి జిల్లాలో ఉండే రైతులు నష్టపోయారన్నారు. ఒక ఎకరాకు వరి 10 నుంచి 20 బస్తాలు దిగుబడి తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టో రైతుల గురించి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏది అమలు కావడం లేదు అన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేలు, ఇస్తామని ప్రకటించి, మొదటి విడత ఇవ్వలేదన్నారు. కౌలు రైతులు కూడా అన్నదాత సుఖీభవ పథకంలో ఇస్తామని చెప్పి వారిని కూడా చేర్చకపోవడం దారుణం అన్నారు. కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు వాటిని ఎంతవరకు అమలు చేయలేదన్నారు. 23 రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్రం ప్రకటించిందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పంట కూడా గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల్లో కూలిపోయారని వెల్లడించారు. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతున్న రైతులకు పండించే పంటలు గిట్టుబాటు ధర ఒకపక్క ఇవ్వకపోగా, ఇంకొకపక్క యూరియా ధరలు బస్తాపై 100 నుంచి 150 రూపాయలు అదనంగా పెరిగిపోయాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టో చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. జిల్లాలో మామిడి రైతులు పంటను బాగా పండించినా కూడా టన్నుకి ఎనిమిది రూపాయలు ఫ్యాక్టరీ ధర కొనుగోలు చేయాలని, నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్లు రైతుల నుంచి మూడు నుంచి నాలుగు రూపాయలకు కొనుగోలు చేసి వారికి మద్దతు ధర లేకుండా చేశారన్నారు. జిల్లా కలెక్టర్ చెప్పినా కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. మిర్చి రైతులకు గతంలో క్వింటలు 24 వేల రూపాయలు వచ్చేదని ఇప్పుడు 8రూపాయలకు పడిపోయిందని గుర్తు చేశారు. పొగాకు రైతులకు 18 వేల ధర వస్తే ఇప్పుడు 6 వేల నుంచి 9 వేల పడిపోయింది అన్నారు. మొక్కజొన్న పంట 2,400 రూపాయలు మద్దతు ధర గతంలో ఉంటే ఇప్పుడు 16 వందల రూపాయలకు పడిపోయిందన్నారు. ఉల్లి రైతులు ధర లేదని రెండు రూపాయలకు పడిపోయిందని గుర్తు చేశారు. పులి రైతులకు చంద్రబాబు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఆ తర్వాత ఎకరాకి 2 వేలు ఇస్తామని అది కూడా ఇవ్వలేదు అన్నారు. టమేటా ఒక్క రూపాయికి పడిపోయిందన్నారు. శనగ పంట గతంలో పదివేల రూపాయలు ధర ఉంటే ఇప్పుడు 7 వేల500 రూపాయలుకు పడిపోయిందని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు రైతాంగానికి లేకపోవడం వల్ల రైతుల అప్పుల ఊబిలో కూలిపోయారన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో 50 లక్షల మంది రైతులు ఉంటే వాటిని సంఖ్య తగ్గించడం దారుణమన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉచిత పంటలకు భీమా సౌకర్యం కూడా ఎత్తివేయడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు మహాసభలు

#### జగదాంబ సెంటర్లో సిఐటియు పైలాన్ ఆవిష్కరణ

విశాఖపట్టణం: డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభల ప్రచారం వేగవంతమైంది. ఈ క్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వై రాజు ఆధ్వర్యంలో విశాఖలోని జగదాంబ సెంటర్లో ఉన్న క్లాక్ టవర్ వద్ద సిఐటియు పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జగదాంబ ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకి ఒకసారి ఆల్ ఇండియా మహాసభలు జరుగుతాయని, అలాగే ఈ మహాసభలు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలకు ఆల్ ఇండియా నాయకత్వం జరగవలసిన ఉద్యమాలను తీర్మాలను చర్చించి కార్యాచరణ చేయటానికి నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ముఖ్యంగా లేబర్ కోడ్స్ వచ్చిన తర్వాత కార్మికుల జీవితం దుర్భరంగా ఏర్పడుతుందని, ఈ లేబర్ కోర్సు రద్దు చేసే వరకు పోరాడుతామని తెలియజేశారు. యువజన నాయకులు గణెలిష్ మాట్లాడుతూ జనవరి 4న జరగబోవు ర్యాలీలో యువకులు, కార్మికులు, నగర ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈశ్వరరావు మెడికల్ రిప్రజెంట్ యూనియన్ నాయకులు చంద్రమౌళి రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రైల్వే స్టేషన్‌లో విస్తరణ

#### భద్రత ప్రమాణాలు పాటించండం లేదన్న మధు

తిరుపతి: తిరుపతి రైల్వే స్టేషన్ ప్రత్యామ్నయం లేకుండా విస్తరణ పనులు చేస్తున్నారని దానివల్ల ప్రయాణికులకు భద్రత సరిగ్గా లేదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, జి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## హిందూదేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

### గాంధీభవన్ ముట్టడికి బిజెపి యత్నం

### అడ్డుకున్న పోలీసులు..స్వల్ప ఉద్రిక్తత

హైదరాబాద్: నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని గాంధీభవన్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు.

## మూగ బాలుడిపై కుక్కల దాడి

#### మెరుగైన వైద్యం అందించాలని రేవంత్ ఆదేశం

హైదరాబాద్: హయత్‌నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్‌పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలోని అధికారులతో ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాలుడి పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వారిని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అతడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, ఆ కుటుంబాన్ని కూడా కలిసి.. వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని. . తక్షణం వీధి కుక్కల దాడుల కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

హయత్‌నగర్ షిర్డీ నగర్‌లో బి తిరుపతి, చంద్రకళ దంపతులు నివసిస్తున్నారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా తిరపతి పని చేస్తున్నాడు. అతడి భార్య చంద్రకళ కూలీ పని చేస్తుంది. వీరికి ప్రేమ్‌చంద్ (8) కుమారుడు ఉన్నాడు. అతడికి మాటల రావు. మంగళవారం ఉదయం ప్రేమ్ చంద్.. తన ఇంటి సమీపంలోని కిరాణ దుకాణానికి వెళ్తున్నాడు. కుక్కల గుంపు అతడిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. శీతాకాలం కావడంతో అతడు స్వెటర్ ధరించాడు. స్వెటర్‌ను నోటితో కరిచి అతడిని కొంత దూరం లాక్కెళ్లాయి. ప్రేమ్ చంద్ మూగవాడు కావడంతో కేకలు వేయలేక నిస్సహాయంగా ఉండిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి.. రాళ్లు విసిరి కుక్కలను తరిమికొట్టారు. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి.. 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు.

# షుగర్ లెవల్స్ పెరగకుండా..








క్రిస్మస్ రానే వచ్చింది. క్రిస్టియన్స్‌కి అతి పెద్ద పండుగ అయిన ఈ రోజున చాలా మంది స్వీట్స్ తింటారు. అలాంటప్పుడు షుగర్ ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి. క్రిస్మస్, న్యూ ఇయర్‌కి షుగర్ లెవల్స్ పెరగకుండా ఇలా కంట్రోల్ చేసుకోండి.. క్రిస్మస్, న్యూ ఇయర్ బ్యాక్ టూ బ్యాక్ వస్తుంటాయి. ఈ టైమ్‌లో చాలా మంది స్వీట్స్‌తో సెలబ్రేట్ చేసుకుంటారు. అలాంటప్పుడు షుగర్ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి. షుగర్ ఉన్నవారు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలి. డాక్టర్ సూచించిన టైమ్‌కి ట్యాబ్లెట్స్ తీసుకోవడం, ఇన్సులిన్ తీసుకోవాలి. ఆహారంం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. అందులో కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

స్వీట్స్ తినే ముందు..
దీంతో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అయితే, షుగర్ కంట్రోల్ అవ్వని వారు భోజనానికి ముందు, తర్వాత షుగర్ లెవల్స్‌ని చెక్ చేసుకోవాలి. డైట్‌లో ఏం తినాలి.. వీలైనంత వరకు రెగ్యులర్ డైట్ ఫాలో అవ్వాలి. డైట్‌లో సాధారణ కార్బోహైడ్రేట్స్ తీసుకోండి.

గ్రిల్డ్ చికెన్, చేపలు, కూరగాయలు తీసుకోవచ్చు. సలాడ్ తినొచ్చు. జంక్ ఫుడ్ అవాయిడ్ చేయడం మంచిది. హైడ్రేటెడ్.. అదే విధంగా శరీరానికి సరిపడా నీటిని తీసుకోండి. ఇది డీహైడ్రేషన్ అవ్వకుండా కాపాడుతుంది. తక్కువ కేలరీలను వినియోగిస్తుంది. చక్కెర, ఉప్పుని తగ్గిస్తుంది. శరీరం డీహైడ్రేట్ అయితే గ్లూకోజ్ కంటెంట్ స్పీడ్‌గా మీ బాడీపై ఎఫెక్ట్ చూపిస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారికి ఎక్కువగా దాహం ఉంటుంది.

టైమ్‌కి తినడం.. ఫెస్టివల్ సీజన్‌లో సాధారణంగా పనిలో పడి తినరు. కానీ అలా చేయొద్దు. ఇలా భోజనం మానేస్తారు. దీని వల్ల షుగర్ లెవల్స్ మారుతుంటాయి. దీంతో వికారం, విరోచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది.

# స్నాక్స్ ఫ్రై చేసిన నూనెని ఇలా క్లీన్ చేయండి..













మనం సాధారణంగా చాలా పదార్థాలని నూనెలో ఫ్రై చేస్తుంటాం. ఈ నూనెని మళ్ళీ వాడాలంటే అందులో కొన్ని మిగిలిన పదార్థాలు అలానే ఉండిపోతాయి. ఈ నూనెని ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం.

మనం స్నాక్స్ చేసినప్పుడు గిన్నె అడుగు భాగంలో నూనె అలా ఉండిపోతుంది. దీనిని పూర్తిగా క్లీన్ చేయాలంటే కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. దీని వల్ల గిన్నెలో మిగిలిన నూనెని క్లీన్ చేయొచ్చు. పైగా అడుగు భాగంలోని నూనెని కూడా పూర్తిగా వాడుకోవచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.

కార్న్‌ఫ్లోర్.. ముందుగా కార్న్‌ఫ్లోర్ తీసుకోండి. అందులో కొద్దిగా నీరు కలిపి బజ్జీ పిండిలా చేయాలి. దీనిని మరిగే నూనెలో వేయండి. అప్పుడు అది నూనె అడుగు భాగంలోకి వెళ్ళి పిండి తాలుకూ అవశేషాలను అతుక్కునేలా చేస్తాయి. దీంతో ఈజీగా వాటిని బయటికి తీసేస్తే పదార్థాల తాలుకూ మొత్తం అవశేషాలు వచ్చేసి నూనె క్లీన్ అవుతాయి.


మిగిలిన నూనెలో.. అదే విధంగా ఇప్పుడు క్లీన్ అయిన నూనెని మనం తీసి వాడుకోవచ్చు. ఇప్పుడు అడుగు భాగంలోని నూనె కూడా వేస్ట్ అవ్వొద్దనుకుంటే అందులో ఆమ్లెట్, దోశలు వేయొచ్చు. దీని వల్ల వల్ల నూనె మొత్తం మనం వాడినట్లుగా అవుతుంది.

గిన్నెని క్లీన్ చేయండి.. ఇప్పుడు ఈ గిన్నెల్ని మనం నిమ్మరసం, సబ్బుతో కలిపి క్లీన్ చేస్తే గిన్నె మొత్తం క్లీన్ అవుతుంది. జిడ్డు కూడా ఉండదు.

ఇవి మరువొద్దు.. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఒకసారి వాడిన నూనెని మరోసారి ఉపయోగించకపోవడమే మంచిది. ఈ నూనెని మళ్ళీ మళ్ళీ వాడడం వల్ల ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి ఫ్రై చేసేటప్పుడే తక్కువ పరిమాణంలో ఫ్రై చేయడం, చేయాలి. ఎయిర్ ఫ్రైయర్స్ వాడండి. దీని వల్ల ఎక్కువగా నూనె వేస్ట్ అవ్వొదు. నూనె పదార్థాలు ఎక్కువగా వాడడం వల్ల అధిక బరువు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అందుకే, వీలైనంత వరకూ ఈ ఆయిలీ ఫుడ్స్, స్నాక్స్‌కి దూరంగా ఉండడం మంచిది.

# పట్టు చీరలు ఇస్త్రీ చేసేటప్పుడు మర్చిపోవద్దు..









పట్టు చీరలు కట్టుకుంటే ఎంత బావుంటాయో అంతే అందంగా మెంటెయిన్ చేయాలి. ఇందులో భాగంగా వీటిని ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇస్త్రీచేస్తే బట్టలు కొత్తవాటిలా మెరుస్తాయి. అందుకే పట్టు చీరలు ఎప్పటికీ కొత్తగా కనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అందులో ఐరన్ కూడా ఒకటి. ఇంట్లోనే ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. దీంతో పట్టు చీరలు ఎప్పటికీ కొత్తవాటిలానే కనిపిస్తాయి.

లేబుల్ చెక్ చేయడం.. ముందుగా పట్టు చీరలు కొనేటప్పుడే వాటి గురించి అడిగి తెలుసుకోండి. ఇస్త్రీ చేయొచ్చో లేదో అడిగండి. లేబుల్ ఉంటే దానిని చెక్ చేయండి. దీంతో చీరలు పాడవ్వకుండా చూడొచ్చు.

కాటన్ క్లాత్.. ఏదైనా పట్టు చీరలు ఐరన్ చేసేటప్పుడు వాటిపై కాటన్ క్లాత్ ఉంచి వాటిపై నుంచి ఐరన్ చేయండి. అప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా చీరలు కూడా చక్కగా ఐరన్ అవుతాయి.


సెట్టింగ్.. అదే విధంగా ఈ చీరల్ని ఐరన్ చేసేటప్పుడు ఐరన్ బాక్స్‌లోని సిల్క్ సెట్టింగ్ చేయాలి. దీని వల్ల చీరలకి తగ్గట్టుగా ఐరన్ చేయొచ్చు. అందుకే అందులోని సిల్క్ సిట్టింగ్ చేయండి.

ముందుగా బార్డర్.. చీరలు ఎప్పుడైనా ముందుగా బార్డర్ నుంచి ఐరన్ చేయాలి. తర్వాత చీరని మధ్యలో ఐరన్ చేయండి. అలా చేయడం వల్ల చీర చక్కగా ముడతలు పోతాయి. అయితే, ఎక్కువసేపు ఒకే దగ్గర పెట్టొద్దు. చీర కొంగుని మడిచి చక్కగా ఇరన్ చేయండి. చీర కొంగులో ఇలాంటి ఎలాంటి ముడతలు లేకుండా ఐరన్ చేయండి. ఐరన్ అయ్యాక.. ఐరన్ చేశాక చీరని మడతపెట్టొద్దు. హ్యాంగర్‌కి పెట్టి వేలాడదీయండి. అంతేకానీ, డ్రాయర్‌లో పెట్టొద్దు. దీంతో ఇలా ముడతలు ఏర్పడతాయి. అదే విధంగా, వీటిని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టొద్దు. దీని వల్ల తేమ వస్తుంది. కాబట్టి, అలా పెట్టొద్దు.

# పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్..











మనకి కొన్నిసార్లు విపరీతమైన బాడీ పెయిన్స్ ఉంటాయి. అవి తగ్గించేందుకు పెయిన్ కిల్లర్స్ వాడుతుంటారు. వాటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్.. కడుపు నొప్పి, తలనొప్పి ఇతర నొప్పులతో చాలా మంది బాధపడతారు. దీనికి అప్పటికప్పుడు రిలాక్స్ అయ్యేందుకు పెయిన్ కిల్లర్స్ వాడతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి. అలా కాకుండా నొప్పుల నుండి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని మెడిసిన్స్ కాకుండా కొన్నిసహజ పద్ధతులు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

అల్లం, పసుపు.. అల్లంని మెత్తగా చేసి అందులో పసుపు కలిపి అప్లై చేయాలి. దీని వల్ల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సహజ నొప్పి నివారణిగా పనిచేస్తాయి. మంటను తగ్గించేందుకు నొప్పిని తగ్గించడంలో ఈ రెండు బాగా పనిచేస్తాయి.

కోల్డ్ కంప్రెస్.. నొప్పి, వాపుని తగ్గించేందుకు కోల్డ్ కంప్రెస్ ఓ సాధారణ, ఎఫెక్టివ్ మార్గం. ఓ ఐస్ క్యూబ్‌ని ఓ క్లాత్‌లో చుట్టి నొప్పిని ఉన్న ప్లేస్‌లో అప్లై చేస్తే రక్త నాళాలు శాంతించి వాపు, బెణుకులు తగ్గుతాయి. దీని వల్ల తీవ్రమైన గాయాలు కూడా తగ్గుతాయి. స్కిన్ ప్రాబ్లమ్ రాకుండా ఉండేందుకు ఒక్కోసారి 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచాలి.

ఆయిల్ మసాజ్.. అరోమాథెరపీ, లావెండర్, పిప్పర్‌మెంట్, యూకలిప్టస్ వంటి ఆయిల్స్‌ని మసాజ్ చేస్తే నొప్పి, ఒత్తిడి తగ్గుతుంది. అందుకోసం మీరు ఇష్టపడే నూనె తీసుకుని నొప్పి ఉన్న చోట మసాజ్ చేయండి. దీనిని వాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల నొప్పి చాలా వరకూ తగ్గుతుంది.

ఆక్యుపంక్చర్.. ఇది చైనీస్ బెస్ట్ ఆక్యుపంక్చర్.. దీని వల్ల నొప్పి తగ్గుతుంది. శరీర నరాలను శాంతపరుస్తుంది. ఇది జీవశక్తిని కూడా ఉంచుతుంది. కొన్ని సూదులలాంటి వస్తువులతో వేళ్ళపై ఒత్తిడితో ఈ పద్ధతులు నొప్పిని ఎఫెక్టివ్‌గా తగ్గిస్తాయి.

# స్పెషల్ దోశ.. చేయడం కూడా ఈజీనే..



కుట్టు కా ఆటా లేదా బుక్వీట్ పిండి ఉపవాస కాలంలో ఎక్కువగా తీసుకునే ఫుడ్. ఇది ఎంతో హెల్దీ అంతే టేస్టీ కూడా.. దీనిని తయారు చేసుకోవడం కూడా అంతే ఈజీ మరి ప్రాసెస్ ఏంటో తెలుసుకోండి. బుక్వీట్ అనేది పండ్ల విత్తనం, ఇది సోరెల్, నాట్వీడ్, ర్హుబర్బ్ లకు సంబంధించినది. నవరాత్రి ఉపవాస సమయంలో ఇది తినొచ్చు. బుక్వీట్లో మొత్తం తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మన శరీరం యొక్క ప్రోటీన్ యొక్క బిల్డింగ్ బ్లాక్స్. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో ఆరోగ్యకరమైన వంటకాలు చేసుకోవచ్చు. కుట్టు ఉపవాసం సమయంలో సాధారణ పిండికి సరైన ప్రత్యామ్నాయం, ఎందుకంటే ఇది చాలా మంచిది! కుట్టుతో మీరు ఏమి చేయాలో అని ఆలోచిస్తున్నట్లయితే, అద్భుతంగా దోస చేయొచ్చు. అదే ఎలా చెయ్యాలో ఇక్కడ ఉంది.

దక్షిణ భారత ఆహారంలో దోశ ఆరోగ్యకరమైన, తేలికపాటి, రుచికరమైనది. ఇది అల్పాహారంగా లేక భోజనం బదులు కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. ఉపవాస వ్రతంలో తినే పిండి మరియు పదార్థాల కలయికను ఉపయోగించి దోస పిండిని తయారు చేయొ చ్చు. కుట్టు కా దోస యొక్క ఈ రెసిపీలో, లోపల పెట్టడం కోసం బంగాళాదుంప, రాక్ సాల్ట్‌తో తయారు చేస్తారు. ఈ పిండిలో అర్బి, బుక్వీట్ పిండి, ఎర్ర కారం, పచ్చిమిర్చి మరియు ఉప్పు ఉండటం వల్ల మెత్తగా ఉంటుంది. పిండి ఉడికించి, లోపల వేయిం చిన బంగాళాదుంపతో చేసిన కూరను పెట్టి పాన్ మీద కాలుస్తారు.

తయారీ విధానం: కుట్టు కా దోస కు కావలిసిన పదార్థాలు:
పొటాటో ఫిల్లింగ్ కోసం: ఉడకబెట్టిన మూడు బంగాళాదుంపలు నెయ్యి వేయించడానికి సరిపడా, ఉప్పు రుచికి సరిపడా, అర టీస్పూన్ కారం, అర టీస్పూన్ తరిగిన అల్లం
దోశ కోసం: 5 టేబుల్ స్పూన్ల బుక్వీట్ పిండి కుట్టు, 2 టేబుల్ స్పూన్ల ఉడకబెట్టిన అర్బి (కోలోకాసియా), ఉప్పు రుచికి సరిపడా.. అర టీస్పూన్ అజ్వైన్ (క్యారమ్ సీడ్స్), అర టీస్పూన్ కారం 1 స్పూన్ తరిగిన అల్లం, 1 స్పూన్ తరిగిన పచ్చిమిర్చి, కాచిన నెయ్యి కొంచెం.

పొటాటో ఫిల్లింగ్ తయారీ విధానం: బాణలిలో నెయ్యి వేడి చేసి, బంగాళాదుంపలను చూర్ణం చేసి మిగిలిన పదార్థాలలో కలపాలి. బంగాళదుంప మిశ్రమాన్ని లేత గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని నిమిషాలు వేపాలి. వేపిన బంగాళాదుంప మిశ్రమాన్ని బయటకు తీసి పక్కన ఉంచండి.

దోశ తయారీ విధానం: ఒక గిన్నెలో, అర్బీని మాష్ చేసి పిండి మరియు ఉప్పుతో కలపండి. కొంచెం నీరు వేసి బాగా కలపాలి. అజ్వైన్, కారం, అల్లం, పచ్చిమిర్చి వేసి మళ్లీ కలపాలి. పిండి మృదువుగా జాలువారే వరకు నీటిని జోడించి, కలపండి. ఒక ఫ్లాట్ పాన్ వేడి చేసి, దానిపై కొంచెం నెయ్యి వేసి, దోస వెయ్యండి. కొన్ని నిమిషాలు ఉడికించనివండి, అంచులు క్రిస్పీగా రావాలంటే చుట్టూ ఎక్కువ నెయ్యి వెయ్యండి. ఇప్పుడు దోసను తిప్పండి మరియు మరొక వైపు ఉడికించాలి. ఇప్పుడు పైన కొంత పొటాటో ఫిల్లింగ్ కొంచెం వేసి ఉంచండి. తరువాత దోసను మడవండి. పుదీనా మరియు కొబ్బరి పచ్చడితో తింటే చాలా బాగుంటుంది.

# ముల్లంగి ఆకులు పారేస్తున్నారా..?









శీతాకాలంలో ముల్లంగి ఎక్కువగా దొరుకుతుంటుంది. ముల్లంగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ముల్లంగి వేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. చాలామంది ముల్లంగి దుంపను వంటకు వాడి.. ముల్లంగి ఆకులను చెత్తగా భావించి బయట పారేస్తూ ఉంటారు. మీరూ ఈ కోవకు చెందితే.. పెద్ద తప్పు చేస్తున్నట్లే. ముల్లంగి ఆకుల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ ఆకుల్లో విటమిన్ కె, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, ఫోలేట్, కాల్షియం వంటి పోషకాలు నిండి ఉంటాయి. ముల్లంగి అకుల రుచి కూడా అద్భుతంగా ఉంటాయి. ముల్లంగి ఆకులతో పప్పు, కర్రీ, పరాటా, ముల్లంగి ఆకులు ఆలూ కర్రీ ఇలా రకరకాలు వండుకోవచ్చు. ముల్లంగి ఆకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

ముల్లంగి ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. పేగుల కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. మీరు జీర్ణ సమస్యల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. మీ డైట్‌లో ముల్లంగి ఆకులను కచ్చితంగా చేర్చుకోండి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. శీతాకాలంలో రోగనిరోధక శక్తి కొంత మందగిస్తుంది. దీనికారణంగా.. జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు ఎక్కువగా దాడి చేస్తాయి. ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవడానికి.. డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకోండి. లో బీపీ ఉన్నవారు.. వారి డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకుల్లో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును స్థిరీకరించడానికి తోడ్పడుతుంది.

డయాబెటిస్ ఫ్రెండ్లీ.. డయాబెటిస్ పేషెంట్స్ ముల్లంగి గొప్ప డైట్ ఆప్షన్ అని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. దీనిలో ఫైబర్ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ ఉంచుతాయి.

# రూ.5 లక్షలకు రూ.10 లక్షలు.. వడ్డీ, టెన్యూర్




కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పోస్టాఫీసు ద్వారా అందిస్తోన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ఒకటి. ఇందులో మీ పెట్టుబడి 10 ఏళ్లలోపే రెండింతలు అవుతుంది. అంటే రూ.5 లక్షలు పెట్టిన వారికి రూ.10 లక్షలు వస్తాయి. వడ్డీ రేటు, టెన్యూర్ వంటి పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి. సామాన్య ప్రజలు సైతం పొదుపు చేసే విధంగా పోస్టాఫీసు వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలను అందిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎలాంటి రిస్క్ అనేది ఉండదు. ఇందులో ఇన్వెస్ట్ చేయడం ద్వారా నష్టపోయే అవకాశం ఉండదు. మంచి ఆదరణ పొందుతున్న స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ప్రస్తుతం ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ డబ్బులు 10 ఏళ్లు నిండక ముందే రెండింతలు అయ్యేందుకు అవకాశం ఉంది. మీరు పెట్టిన డబ్బులను రెట్టింపు చేసేందుకు కిసాన్ వికాస్ పత్ర పథకానికి 115 నెలలు లేదా 9 ఏళ్ల సమయం మాత్రమే పడుతుంది. కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ 2023.... కేంద్ర ప్రభుత్వం అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర ఒకటి. ఇది భారతీయ పోస్టాఫీసు అందిస్తున్న రిస్క్ ఫ్రీ పెట్టుబడి మార్గంగా చెప్పవచ్చు. దేశంలోని చాలా మంది ప్రజలు ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టాలని భావించే వారికి ఇంది మంచి స్కీమ్‌గా చెప్పవచ్చు. ఇందులో ప్రస్తుతం 7.5 శాతం మేర వడ్డీ ఇస్తోంది కేంద్రం. అయితే, మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర ఖాతాను ఒక వ్యక్తి లేదా గరిష్ఠంగా ముగ్గురు కలిసి జాయింట్ ఖాతా తీసుకోవచ్చు. మైనర్ల తరపున గార్డియన్ తెరవొచ్చు. ఈ ఖాతాను ముందస్తుగానూ క్లోజ్ చేయొచ్చు. అయితే, కేవీపీకి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కిందకు వర్తించదు. కిసాన్ వికాస్ పత్రా పెట్టుబడులు ట్యాక్స్ పరిధిలోకి వస్తాయని గుర్తుంచుకోవాలి.

మీ డబ్బులు ఎప్పటికి డబులు అవుతాయి? కిసాన్ వికాస్ పత్ర అనేది ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పించే పథకం. ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మీ డబ్బులను రెట్టింపు చేసేందుకు 9 ఏళ్ల 7 నెలల సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు మీరు రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేస్తే ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7.5 శాతంతో చూసుకుంటే 9 ఏళ్ల 7 నెలలకు రూ.1 లక్ష అవుతాయి. అలాగే రూ. 5 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ.10 లక్షలు చేతికి వస్తాయి. 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత తీసుకుంటే మీకు వడ్డీ రూపంలోనే రూ.5.50 వేల వరకు వస్తాయి. అంటే మొత్తంగా రూ.10.50 లక్షలు చేతికి వస్తాయి.




# 77 శాతం ప్రీమియంతో లిస్టింగ్..

డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ అదరగొట్టింది. ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కు వచ్చింది. దీంతో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు భారీ లాభాలు వచ్చాయి. గ్రే మార్కెట్ ప్రీమియం అంచనా కంటే ఎక్కువ ధరతో లిస్ట్ కావడం గమనార్హం. లిస్టింగ్ తోనే ఒక్కో షేరుకు రూ.610 లాభం ఇచ్చింది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ బంపర్ రిటర్న్స్ ఇచ్చింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 790 (అప్పర్ లిమిట్) తో పోల్చితే ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 1,400 వద్ద లిస్ట్ అయింది. అంటే ఈ ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లు ఒక్క షేరుకు తొలి రోజే రూ. 610 చొప్పున లాభం పొందారు. ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు, అలాగే సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ ఉపయోగించనుంది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 13 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 15 వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో డామ్స్ ఐపీఓకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఏకంగా 93 రెట్లు మేర ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన భాగం 69 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ అయింది. ఎన్ఐఐలు 66 రెట్లు, క్యూఐబీ విభాగం 116 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ స్థిరమైన రెవెన్యూ, లాభాల వృద్ధితో ఆర్థికపరంగా ఆకర్షణీయమైన ట్రాక్ రికార్డును కలిగి ఉంది. ఈ క్రమంలో ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. షేర్లను దక్కించుకునేందుకు ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. డామ్స్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర అంచనా ముందు నుంచే ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తుంది. తక్షణం పొందే లాభాల కంటే భవిష్యత్తులో లాభాలు ఇంకా ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. అందుకే దీర్ఘకాలిక లాభాల కోసం చూసేవారు ఈ షేర్లను హోల్డ్ చేయాలని సూచించారు. అయితే స్వల్పకాలికి లభాలు పొందాలనుకుంటున్నవారు షేర్లను తక్షణమే విక్రయించుకోవచ్చని తెలిపారు. డామ్స్ ఇండస్ట్రీస్ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయంగా 40 పైగా దేశాల్లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ డామ్స్ కింద అనేక రకాల స్టేషనరీ,ఆర్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2023 ఆర్థిక ఏడాదిలో కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 41 శాతం తగ్గి రూ. 403 కోట్లకు క్షీణించింది. ఏడాది క్రితం లాభంతో పోలిస్తే రూ. 6 కోట్ల నష్టాన్ని చవిచూసింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్ పీ పరిబాస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బ్యాంకర్లుగా వ్యవహరించాయి. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ ఇండియా షెల్టర్ ఫైనాన్స్ షేర్లు ఇష్యూ ధర రూ.493 తో పోలిస్తే బీఎస్ఈలో 24.27 శాతం లాభంతో రూ.612.70 వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 26.77 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 6,236.26 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు 30 షేర్లపై కనీసం రూ.14,790 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వారు లిస్టింగ్ లో ఒక్కో లాట్ పై రూ.3,591 లాభాన్ని పొందారు.

# లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేశారా?




బ్యాంకులో లాకర్ తీసుకున్నారా? అయితే మీకో అలర్ట్. లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉంది. గడువు ముగిసేలోపు రెన్యువల్ అగ్రిమెంట్ పై సంతకం చేయాలి. లేదంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులు లాకర్ సర్వీసులను ఆఫర్ చేస్తున్నాయి. కస్టమర్లు తమ విలువైన వస్తువులను ఇందులో దాచుకోవచ్చు. వాటికి బ్యాంకులు భద్రత కల్పించినందుకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం కస్టమర్, బ్యాంక్ మధ్య అగ్రిమెంట్ ఉంటుంది. ఇలా బ్యాంకు లాకర్ తీసుకున్న కస్టమర్లు తమ లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్లను రెన్యువల్ చేసుకోవడానికి గడువు 2023 డిసెంబర్ 31 తో ముగుస్తుంది. 2022 డిసెంబర్ 31కు ముందు బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్ సమర్పించిన అకౌంట్ హోల్డర్స్.. రివైజ్డ్ అగ్రిమెంట్‌పై సంతకం చేసి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లో అందజేయాలి. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. డిసెంబర్ 31 గడువు లోపు అగ్రిమెంట్ రెన్యువల్ చేయకపోతే లాకర్‌కు యాక్సెస్ నిరాకరించవచ్చు. అదనపు ఛార్జీలు భరించాల్సి రావచ్చు. కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడానికి, రెన్యువల్ ప్రాసెస్ క్రమబద్ధీకరించడానికి ఆర్‌బీఐ రివైజ్డ్ లాకర్ అగ్రిమెంట్ చేయాలని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు అగ్రిమెంట్ ఎగ్జిక్యూషన్ కోసం స్టాంప్ పేపర్లను సరఫరా చేయవచ్చు లేదా బ్రాంచ్‌ల్లో వాటిని అందుబాటులో ఉంచడానికి విక్రేతలతో ఒప్పందం చేసుకోవచ్చు. దీనివల్ల కస్టమర్లు స్టాంప్ పేపర్ల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. మరో వైపు.. అగ్రిమెంట్స్‌పై సంతకం చేయడానికి బ్యాంకులు ఇ-స్టాంప్ ఫెసిలిటీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది. కస్టమర్‌లు ఏ ప్రదేశం నుంచి అయినా డిజిటల్‌గా సైన్ చేసి అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవచ్చు. రెండు పార్టీలు సంతకం చేసిన రెన్యూవ్డ్ అగ్రిమెంట్ నకిలీ కాపీని లాకర్ హోల్డర్‌కు అందజేస్తారు. ఒరిజినల్ బ్యాంక్ వద్ద ఉంటుంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్‌ల సేఫ్టీ, సెక్యూరిటీ నిర్ధారించే బాధ్యతను బ్యాంకులపై ఉంచింది ఆర్‌బీఐ. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల సహా సేఫ్ డిపాజిట్ వాల్ట్ శ్రేయస్సుకు భంగం కలిగించే సంఘటనల ను నిరోధించడానికి బ్యాంకులు తగిన చర్యలు తీసుకోవాలి. లాకర్‌లోని వస్తువుల కు బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిందని తేలితే, కస్టమర్‌కు కచ్చితంగా పరిహారం చెల్లించాలి. లాకర్ల భద్రతను నిర్ధారించడం బ్యాంకుల బాధ్యత. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ యాక్సెస్, పరిమితుల విధానాలు ఉంటాయి. ఊహించని సంఘట నలు ఎదురైనప్పుడు బ్యాంక్ బాధ్యతను వివరిస్తాయి. లాకర్ నిర్వహణ , ఇష్యూ రిపోర్టింగ్‌కి సంబంధించి కస్టమర్ బాధ్యత లను తెలియజేస్తాయి. అధిక రక్షణను కోరుకునే కస్టమర్‌లు బ్యాంక్ అందించిన బేసిక్ లయబిలిటీ కవరేజీకి మించి సప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ఆప్షన్‌లను అన్వేషించవచ్చు.

# రూ.1 లక్ష కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు అదరగొడుతున్నాయి. గత ఆరు నెలల్లోనే ఏకంగా 80 శాతం పెరిగాయి. దీంతో ఆ బ్యాంక్ రూ.1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ సాధించిన మూడో బ్యాంకుకో అవతరించింది. ప్రస్తుతం బ్యాంక్ షేర్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. సరికొత్త గరిష్ఠాలను తాకుతూ రికార్డులు సృష్టిస్తున్నాయి. అలాగే చాలా కంపెనీల స్టాక్‌లు కొత్త శిఖరాలను నమోదు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు సైతం రాణించాయి. భారీగా లాభపడ్డాయి. గత ఆరు నెలల కాలంలో ఈ కంపెనీ షేర్లు ఏకంగా 80 శాతం మేర పెరిగాయి. దీంతో ఈ ప్రభుత్వ బ్యాంక్ కూడా స్టాక్ మార్కెట్ లో తన పేరున రికార్డు నమోదు చేసింది. గత వారాంతం శుక్రవారం డిసెంబర్15 వ తేదీనే 1. 33 శాతం లాభపడి రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ఘనత సాధించిన మూడో బ్యాంకుగా అవతరించింది పంజాబ్ నేషనల్ బ్యాంక్. రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ మార్క్ దాటిన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఎన్‌బీ కన్నా ముందు దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఉన్నాయి. ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5. 79 లక్షల కోట్లుగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ విలువ రూ. 1. 16 లక్షల కోట్లుగా ఉంది. గత కొన్ని నెలల్లో పీఎన్‌బీ షేర్లు విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత వారం చూసుకుంటే నాలుగున్నర శాతం బలపడింది. అలాగే నెల రోజులుగా చూస్తే 17 శాతం పెరిగింది. అలాగే ఆరు నెలల కాలంలో చూస్తే పీఎన్‌బీ షేర్లు 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 1 . 80 లక్షలు అయ్యేది. ఈ ఆర్థిక ఏడాది 2023-24 రెండో త్రైమాసికంలో పీఎన్‌బీ ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 327 శాతం పెరిగి రూ. 1, 756 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో పీఎన్బీ నికర లాభం కేవలం రూ. 411. 27 కోట్లుగా ఉంది. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి ఏడాది క్రితం 10. 48 శాతంగా ఉండగా.. 6. 96 శాతానికి తగ్గింది.

# ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా




డొనాల్డ్ ట్రంప్‌కు షాకిస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష బరిలో ఉన్న వివేక్ రామస్వామి స్పందించారు. ఈ తీర్పును తప్పుపట్టిన వివేక్ రామస్వామి.. ట్రంప్‌కు మద్దతును ప్రకటించారు. ఒకవేళ ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్‌ను అడ్డుకుంటే తాను కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటానని వెల్లడించారు. మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌ను పోటీ చేయనీయకపోతే నేనూ తప్పుకుంటా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా డొనాల్డ్ ట్రంప్‌పై కొలరాడో సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి స్పందించారు. ఈ విషయంలో డొనాల్డ్ ట్రంప్‌కు వివేక్ రామస్వామి మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వివేక్ రామస్వామి తప్పుపట్టారు. రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు డొనాల్డ్ ట్రంప్‌కు అనుమతి ఇవ్వకపోతే తాను కూడా ఎన్నికల బరి నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ట్రంప్‌పై కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా వేదికగా వివేక్ రామస్వామి స్పందించారు. ఎన్నికల బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించి ఆయనను అనుమతించకపోతే.. తాను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఇతర నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలా చేయని పక్షంలో ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు సమర్థించిన వారు అవుతారని తెలిపారు. ఇలాంటి తీర్పుల కారణంగా అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివేక్ రామస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు.. కొలరాడో సుప్రీంకోర్టు తనపై ఇచ్చిన తీర్పుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కుట్రలో భాగమేనని ట్రంప్ మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను నిలువరించేందుకు బైడెన్ చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని ట్రంప్ తెలిపారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. వచ్చే ఎన్నికల్లో తమ చేతిలో ఘోరంగా ఓడిపోతామని తెలిసి కోర్టుల ద్వారా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని ట్రంప్ మండిపడ్డారు.

# అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తీర్పు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే ఒకసారి అగ్రరాజ్య అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రంప్‌కు అర్హత లేదంటూ కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ తీర్పును అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కూడా కల్పించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి వైట్‌హౌస్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2020లో అధ్యక్ష ఎన్నికల తర్వాత అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై దాడికి సంబంధించిన కేసులో విచారణ జరిపిన కొలరాడో సుప్రీంకోర్టు.. ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటివరకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం పోటీ పడుతున్న వారిలో డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో ఉండటంతో అధ్యక్ష బరిలో ఉంటానని ట్రంప్ ధీమాగా ఉన్నారు. తాజా తీర్పుతో ఆ ఆశలకు గండి పడింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్ అనర్హుడని కొలరాడో కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది.

2020 అధ్యక్ష ఎన్నికల అనంతరం క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి డొనాల్డ్ ట్రంప్ వల్లే జరిగిందని కొలరాడో కోర్టు తెలిపింది. అప్పుడు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ట్రంప్ ఓడిపోవడానికి ఎన్నికల కమిషన్ కారణమంటూ 2021 జనవరి 6 వ తేదీన ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఆ ర్యాలీ సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు అమెరికా పార్లమెంట్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే ట్రంప్ కారణంగానే క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిందని.. అందుకే ట్రంప్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఏడుగురు సభ్యుల బెంచ్ ప్రకటించింది. అమెరికాలో కొత్తగా ఎన్నికైన జో బైడెన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేందుకు ట్రంప్ కుట్ర చేశారని బలమైన సాక్ష్యాలు ఉన్నట్లు తీర్పు సందర్భంగా కోర్టు వెల్లడించింది.

ఇక ఎన్నికల బ్యాలెట్ నుంచి డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని కొలరాడో సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయనకు కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. అయితే ఈ తీర్పు కేవలం కొలరాడో రాష్ట్రం వరకు మాత్రమే పరిమితం అవుతుందని వెల్లడించింది. అంటే కేవలం కొలరాడో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించనున్నారు. అయితే మిగిలిన రాష్ట్రాలకు మాత్రం ఈ కోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. దీంతో 2024 మార్చి 5 వ తేదీన కొలరాడోలో జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ పేరు ఉండదు. దీంతో 2024 నవంబరు 5 వ తేదీన జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థిత్వంపై ఇది పెను ప్రభావం చూపించనుంది.


అయితే అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థిపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు.. ఈ తీర్పుపై అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌కు అవకాశం కల్పించింది. ఈ అప్పీల్‌కు వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు కొలరాడో సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో కొలరాడో స్టేట్ ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేస్తారా లేదా అనే నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ అటార్నీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైంది.

# చైనాలో భారీ భూకంపం..

భారీ తీవ్రతతో సంభవించిన భూకంపం చైనాను తీవ్రంగా వణికించింది. ఈ ఘటనలో ఇప్పటికే చనిపోయిన వారి సంఖ్య వంద దాటిపోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వందలాది భవనాలు కుప్పకూలాయి. జనం ప్రాణ భయంతో పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తాజా భూకంప ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చారు. వాయువ్య చైనాలో భూకంపం సృష్టించిన భారీ విధ్వంసంతో ఎటు చూసినా శవాలే కనిపిస్తున్నాయి. భారీ ప్రకంపనల ధాటికి కొన్ని భవనాలు దెబ్బతినగా.. మరికొన్ని భవనాలు కుప్పకూలాయి. ఆ కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ప్రజలను రక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 11.59 గంటలకు వాయవ్య చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

ఈ భారీ భూకంపం ధాటికి చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో ఇప్పటివరకు 111 మంది దుర్మరణం పాలైనట్లు చైనా మీడియా జిన్హువా వెల్లడించింది. మరోవైపు.. దాదాపు 200 మంది గాయపడినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ క్రమంలోనే చైనాలో భూకంప పరిస్థితికి సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఆలౌట్ పరిశోధన, రెస్క్యూ ఆపరేషన్లు చేసి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు తీసుకోవాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలని రెస్క్యూ అధికారులను జిన్‌పింగ్ ఆదేశించారు. కూలిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని రక్షించాలని పేర్కొన్నారు. మరోవైపు.. చైనా భూకంప సహాయ ప్రధాన కార్యాలయం, అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ జాతీయ భూకంప.. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను గ్రేడ్ 2కు అప్‌డేట్ చేశాయి. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని చైనా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. గన్సు ప్రావిన్సులోని లాన్‌జ్హౌకు 102 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని చైనీస్ మీడియా తెలిపింది. అర్ధరాత్రి సంభవించిన ఈ భారీ భూకంపం కారణంగా పలు ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలు కొన్ని దెబ్బతిన్నాయని.. మరికొన్ని కూలిపోయాయని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. ఇక భూకంపం భయానికి జనం పారిపోతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భూ ప్రకంపనల ధాటికి ఇళ్లు, అందులోని వస్తువులు కదలడం కూడా వీడియోల్లో కనిపిస్తోంది. ఇక పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాగు నీటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఇక అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నం అయింది. ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ 580 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. 88 ఫైర్ ఇంజన్లు, 12 సెర్చ్ అండ్ రెస్క్యూ డాగ్‌లు, ఇతర సామాగ్రిని భూకంప ప్రభావిత ప్రాంతాల్లోకి తరలించారు. స్థానిక ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భూకంప ప్రభావిత ప్రాంతం వైపు వెళ్లే అన్ని రకాల రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అథారిటీ వెల్లడించింది.





# సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?



రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.
2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోస్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది
అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన

# హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్భాటం తప్పనిసరి



మళయాల నటుడు దుల్కర్ సల్మాన్
హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది. లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్
చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు.
సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.





# బంధం ఉన్నంత వరకే కొనసాగుతుంది

రాజ్‌నిడుమోరు మాజీ భార్య శ్యామాలి
తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్య శ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నో రోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈ జంటకు నెటిజన్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ.. రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. 'ఈ అనంత విశ్వంలో మనం ఒక మూల ఉన్నాం' అని అర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు.
రాజ్ – సమంతల వివాహం జరిగిన రోజు సోమవారం కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.

# అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ




టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మిలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి
దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.



# సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

## ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ

సెలబ్రిటీలుమరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టా÷–గ్గ÷ట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మిర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.